

# ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో
# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

- ప్రభుత్వ భూముల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టండి
- లఘు చిత్రాలకు ప్రజా ప్రభుత్వం ప్రోత్సాహం
- శాట్ లైట్ టౌన్ షిప్ నిర్మాణాలపై హౌజింగ్ శాఖ దృష్టి సారించాలి
- ఎల్ఐజి, ఎంఐజి, హెచ్ఐజి ఇండ్ల నిర్మాణంతో
- మధ్యతరగతి ప్రజల సొంతింటి కల సాకారం
- ప్రభుత్వ కార్యాలయాల భవనాలపై సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలి
- బడ్జెట్ సమీక్ష సమావేశానికి హాజరైన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, నవభూమి ప్రతినిధి–** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేనటువంటి ఉమ్మడి మహబూబ్నగర్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హౌజింగ్ అధికారులకు సూచించారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రెవిన్యూ, హౌసింగ్, ఐ%డ%పిఆర్ ఉన్నత అధికారులతో 2025–26 బడ్జెట్ ప్రతిపాదనలపై మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లతో కలిసి సమీక్షించారు. రాష్ట్రంలో ఇండ్లు లేని పేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి ఈ ఏడు ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్ల చొప్పున బడ్జెట్‌లో నిధులు కేటాయించిందన్నారు. ప్రభుత్వం అమలు చేసే ఆరు గ్యారంటీల అమలులో భాగమే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమన్నారు. వివాదాల కారణంగా కోర్టు కేసుల్లో ఉన్న ప్రభుత్వ భూములు సాధించుకోవడానికి కావలసిన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. జిపి, ఏజీపీలతో ప్రభుత్వ భూవివాద కేసులకు సంబంధించి నిరంతరం మానిటరింగ్ చేయాలన్నారు. కోట్ల రూపాయల విలువైన భూములు ప్రభుత్వానికి దక్కే విధంగా ప్రత్యేక దృష్టి పెట్టాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. సినిమా కళాకారులను ప్రోత్సహించడంతో పాటు సమాజ వికాసానికి దోహదపడే విధంగా లఘు చిత్రాలను తీసుకురావడానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఆలోచనలను, ప్రభుత్వ పథకాలను లఘు చిత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవాలని సమాచార శాఖ అధికారులకు సూచించారు. రాష్ట్ర రాజధాని హైదరబాద్ మహానగరం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఆవుటర్, రీజినల్ రింగ్ రోడ్డు చుట్టూ పేద, మధ్యతరగతి ప్రజల కోసం శాట్ లైట్ టౌన్ షిప్ నిర్మాణాలపై హౌజింగ్ శాఖ దృష్టి సారించాలన్నారు. హైదరాబాద్ మహానగరంలో మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను సాకారం చేయడానికి ఎల్ఐజి, ఎంఐజి, హెచ్ఐజి ఇండ్ల నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించి, కావాల్సిన భూమి కొరకు రెవెన్యూ శాఖకు ప్రతిపాదనలు పంపించి భూమిని సేకరించుకోవాలన్నారు. గత ప్రభుత్వాలు ఎస్ఆర్ నగర్, బర్కత్‌పుర, కూకట్‌పల్లి, ఈసిఐఎల్ లాంటి ప్రాంతాల్లో హౌజింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఎల్ఐజి, ఎంఐజి, హెచ్ఐజి పేరిట ఇండ్ల నిర్మాణాలు చేయడం వల్ల ఎంతో మంది మధ్యతరగతి ప్రజలకు సొంతింటి కల నెరవేరిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. డిజిటల్ భూ సర్వేకు సంబంధించి ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన కార్యాలయాల జాబితాను సేకరించి, ప్రతి నెల అద్దె చెల్లించడానికి ఆర్థిక శాఖలో ప్రత్యేకంగా ఒక సెక్షన్ ను ఏర్పాటు చేయాలన్నారు. కాలుష్యం లేనటువంటి గ్రీన్ ఎనర్జీని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నందున అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాల భవనాలపై సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సంపద సృష్టించి ఆ సంపదను ఈ రాష్ట్ర ప్రజలకు పంచడమే ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం లక్ష్యమని, ఈ లక్ష్యానికి అనుగుణంగా అధికారులు ప్రత్యామ్నాయ వనరులను సమీకరించడంలో ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, రెవిన్యూ సెక్రెటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ ఎండి గౌతమ్. ఐ%డ%పిఆర్ కమిషనర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు




## అంగరంగ వైభవంగా వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఫరూఖ్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల

2




# నవభూమి
# తెలంగాణ అనుబంధం

16 ఫిబ్రవరి,2025 ఆదివారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


# బిల్డర్స్ గ్రీన్ తెలంగాణ
# సమ్మిట్ సమావేశం

- హైదరాబాద్ నోవాటెల్‌లో జరిగిన బిల్డర్స్ గ్రీన్ తెలంగాణ సమ్మిట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రసంగం



**హైదరాబాద్, ఫిబ్రవరి 15, నవభూమి ప్రతినిధి–** రాష్ట్రంలో బిల్డర్స్ కు సంపూర్ణ సహకారం బిల్డర్స్ కు స్వర్గధామం హైదరాబాద్ హైదరాబాదును గ్రీన్ సిటీగా మార్చేందుకు పలు విధాన నిర్ణయాలు తీసుకున్నాం ఆదాయం కంటే హైదరాబాద్ నగర ప్రజల ఆరోగ్యమే మాకు ప్రధానం హైదరాబాదులో డీజిల్ వాహనాలను దశలవారీగా ఎలక్ట్రికల్ వాహనాలుగా మారుస్తాం ప్రపంచ కేంద్రంగా ఫ్యూచర్ సిటీ.. ఆ ప్రాంతంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్ణయాలు మూసి పునర్జీవనానికి ముందుకు పోతాం.. ఆధునిక దేశాల బాటలో తెలంగాణను నడిపిస్తాం రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కేవలం హైదరాబాద్ అభివృద్ధికి పదివేల కోట్లు కేటాయించాము బిల్డర్స్, డెవలపర్స్ ను రాష్ట్ర ప్రభుత్వం గౌరవప్రదమైన పౌరులుగా చూస్తుంది, వారు సంపద సృష్టికర్తలు, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు వారికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం నోవాటేల్‌లో జరిగిన తెలంగాణ బిల్డర్స్ గ్రీన్ సమ్మిట్ లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బిల్డర్స్ కు ఎలాంటి ఇబ్బందులు లేని కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది, ఎవరైనా తప్పుడు ప్రచారాలు చేసి బిల్డర్స్, డెవలపర్స్ ను ఇబ్బంది పెట్టే పని చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడే వ్యక్తులుగా బిల్డర్ కు సంపూర్ణ సహకారం అందిస్తాం, బిల్డర్స్కు హైదరాబాద్ స్వర్గధామం లాంటిదని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఒక యువ రాష్ట్రం, ప్రపంచ పటంలో రైజింగ్ గా కనిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు పోతుందని తెలిపారు. నెట్ జీరో సిటీ ఒప్పందం చేసుకొని హైదరాబాద్ ప్రపంచానికి ఒక సందేశం ఇస్తుంది అన్నారు. కోరి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందని ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటున్నట్టు తెలిపారు. హైదరాబాదును గ్రీన్ సిటీగా మార్చేందుకు పలు విధాన నిర్ణయాలు తీసుకుంటున్నామని, ఢిల్లీ ప్రజలు స్థానికంగా ఉండేందుకు ఇబ్బందులు పడుతున్నారు ఒక సీజన్లో అక్కడి నుంచి పౌరులు వలస వెళ్లి పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.. ఆ దుస్థితి హైదరాబాద్ కు రాకుండా ఉండేందుకు పలు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. హైదరాబాద్ నగరంలోని డీజిల్ వాహనాలను దశలవారీ ఎలక్ట్రికల్ వాహనాలుగా మారుస్తున్నట్టు తెలిపారు. ఎలక్ట్రికల్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం తన ఆదాయాన్ని కోల్పోయి రిజిస్ట్రేషన్ చార్జీలు తగ్గించేందుకు కూడా వెనుకాడ లేదని తెలిపారు. కాలుష్య రహిత నగరంగా హైదరాబాదును తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఆదాయం కంటే హైదరాబాద్ నగర ప్రజల ఆరోగ్యమే మాకు ప్రధానం అన్నారు. ఫోర్త్ సిటీ హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ. ప్రపంచ కేంద్రంగా ఫోర్త్ సిటీని తీర్చి దిద్దుతాం అన్నారు. నెట్ జీరో సిటీ నిర్మాణంలో భాగంగా ఈ ప్రాంతంలో భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం విధాన నిర్ణయాలు తీసుకుందని వివరించారు. మూసి పునర్జీవనం రాష్ట్ర చరిత్రలో ఒక మైలు రాయి, దశాబ్ద కాలంగా కాలుష్య కాసారంతో ప్రజలు జీవించడానికి ఇబ్బంది పడుతున్నారు.. ఈ నదిలో పరిశుభ్రమైన నీరు పారించి.. మూసి హైదరాబాద్కు ఒక వరంలా మారుస్తాము, హైదరాబాదును అద్భుత నగరంగా తీర్చిదిద్దుదాం అన్నారు. ఈ క్రమంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, ఎంత ఖర్చు అయినా ముందుకు వెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. హైదరాబాద్ చుట్టుపక్కల పెట్టుబడులకు సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబులు దావోస్లో పర్యటించి 1.80 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించారని వివరించారు. 2029–30 కి 20,000 మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా కొత్త విద్యుత్ పాలసీలో స్పష్టం చేశామని, 35 నాటికి 40 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు పోతున్నట్టు తెలిపారు. ఆధునిక దేశాల బాటలో తెలంగాణను నడిపించేందుకు కేవలం అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా హైదరాబాదు నగరానికి ఒక ఏడాదిలో పదివేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈ నిర్ణయం హైదరాబాదును ఉన్నత స్థానానికి తీసుకువెళ్లిందని తెలిపారు

## మంద కృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసిన మోమిన్ పేట ఎమ్మార్పీఎస్ నాయకులు




**మోమిన్‌పేట ఫిబ్రవరి 15(నవభూమి)** మోమిన్ పెట్ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను శుక్రవారం మ్మోమిన్ పేట ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు టి రవికుమార్ మాట్లాడుతూ అన్నగారిన వర్గాల కోసం నిరంతరం పోరాడిన పోరాట యోధుడు మందకృష మాదిగ అని అన్నారు ఎస్సీ వర్గీకరణ పోరాటంలో నిరంతరము కృషి చేసి విజయం సాధించిన మహానీయుడని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా మహిళా అధ్యక్షులు పుష్ప రాణి, ఎంఎస్పి వైస్ ప్రెసిడెంట్ తానేం నరసింహ, మోమిన్పేట సీనియర్ నాయకులు మానేయ, సమృద్ధి, పద్మమ్మ, ఎన్కతల గ్రామ అధ్యక్షులు సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు

## జాతీయ నాయకులు పద్మశ్రీ అవార్డు మందా కృష్ణ మాదిగకి శుభాకాంక్షలు ఎమ్మార్పీఎస్ నాయకులు

**నవభూమి ఫిబ్రవరి 14–** ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఎస్సీ మాదిగల వర్గీకరణ మన్య శ్రీ మంద కృష్ణ గారికి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాదిగ మానేయ ఆద్వర్యంలో మందకృష్ణ గారికి శాలువతో పుష్పగుచ్ఛం ఇచ్చినారు కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు న్యాయవాది రవికుమార్ సమ్మయ్య మాదిగ సమృద్ధి మాదిగ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు

## ఆదాబ్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన భీమ్ భరత్

**చేవెళ్ల, ఫిబ్రవరి 15 నవభూమి :** చేవెళ్ల మున్సిపల్ పరిధిలో నిర్వాకులు ఎండీ అజర్, ఎండీ ముస్తఫాలు నూతనంగా ఏర్పాటు చేసిన ఆదాబ్ రెస్టారెంట్ ను శనివారం కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యువత వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెంది ఆర్థికంగా ఎదగలన్నారు. భోజన ప్రియులకు రుచికరమైన పదార్థాలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ మంగలి బాలరాజ్, మాజీ సర్పంచులు శైలజాఆగిరెడ్డి, రెడ్డిశెట్టి మధుసూదన్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జుకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్ ఫైండ్ల మధుసూదన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ మల్గారి మల్లారెడ్డి, తదితరులు ఉన్నారు





## మెదక్‌లో 31వ వార్షికోత్సవానికి ముస్తాబైనా రేణుక మాత (ఎల్లమ్మ) ఆలయం

- నేడు గ్రామదేవతలకు,మంగళవారం రేణుక మాతకు బోనాలు
- ఆలయ చైర్మన్ ఆరేళ్ళ విద్యాధర్ గౌడ్





**మెదక్ ప్రతినిధి నవభూమి:** గౌడ కులస్తుల అరాధ్యదైవం శ్రీ మాత రేణుకాంభా 31వ వార్షికొత్స వేడుకలకు ఆలయం ముస్తాబైంది. మెదక్ పట్టణంలొని పసుపులేరు ఒడ్డున వెలసిన శ్రీ రేణక మాత ఆలయం 31 సంవత్సరాలు కావడంతో ఉత్సవాలు గౌడ సంఘం అధ్వర్యంలొ ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు రేణుక మాత ఆలయం ముస్తాబైందని ఆలయ చైర్మన్ ఆరేళ్ళ విద్యాధర్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రేణుక మాత ఆలయంలో శు క్రవారం,శనివారం రోజుల లో సుప్రభాత సేవ,గణపతి పూజ, కలశస్థాపన తో ప్రారంభం కాగా అమ్మవారి నిత్యపూజలు అలంకార దర్శనం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఆదివారం అమ్మ వారికి నిత్యపూజలు అలంకారం ఉంటుందని అలాగే సాయంత్రం గ్రామ దేవతలైనా మాత నల్ల పొచమ్మ, గట్టమ్మ, ముత్యాలమ్మ, బొరంచ మ్మలకు గౌడ కులస్తుల అధ్వర్యం బొనాల ఉరేగింపు ఉంటుందన్నారు.మంగళవారం రేణుక మాత కు గౌడ సంఘం అధ్వర్యంలో సాయంత్రం 4గం. నుండి బోనాల ఉరేగింపు ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా అది,సోమ, మంగళవారం వరకు దొడ్ల మల్లన్న బృందం చే రేణుక మాత ఓగ్గు కథ ఉంటుందని పేర్కొన్నారు. కావున ఈ ఉత్సవాలకు మెదక్ పాటు పట్టణ ప్రముఖుల తో ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అమ్మ కృపకు పాత్రులు కావాలని కోరారు

## అంగరంగ వైభవంగా వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఫరూఖ్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

- హాజరైన పుర ప్రముఖులు, పూర్వ విద్యార్థులు, రాజకీయ నాయకులు, సంఘసంస్కర్తలు
- మెరిసిన దాతల దాతృత్వం
- లక్ష రూపాయల విరాళం ప్రకటించిన విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త బండారి రమేష్
- 51, వేల రూపాయల విరాళం ప్రకటించిన నాగిళ్ల భవాని ప్రసాద్
- డయాస్ పై షెడ్డు వేయిస్తానని హామీ ఇచ్చిన అబ్దుల్ రబ్జాని



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** 100 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన ఫరూక్నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పిఎస్ శైలజ అధ్యక్షత వహించగా, మండల విద్యాధికారి మనోహర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థి, తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొన్న సీనియర్ నేత నాగిళ్ల గోపాల్ గుప్త మాట్లాడుతూ.. ఏ కార్యక్రమం చేపట్టినా స్థానికులను కలుపుకొని చేసినట్లయితే పాఠశాలకు ఆర్థిక వనరులు చేకూరుతాయని అధ్యాపక బృందానికి సూచన ఇచ్చారు. కార్యక్రమంలో గౌరవ అతిథులుగా పాల్గొన్న విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు బండారి రమేష్ మాట్లాడుతూ.. నేను చదువుకున్న ఈ పాఠశాల అభివృద్ధి కోసం నేను ఆర్థికంగా ఆదుకుంటానని హామీ ఇస్తూ.. ఒక లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించారు. అలాగే పూర్వ విద్యార్థులు...నాగిళ్ల భవాని ప్రసాద్ 51 వేలు, రసమల్ల గూడెం మాజీ సర్పంచ్ రంగయ్య విద్యార్థుల కోసం ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్ ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రముఖ న్యాయవాది చెంది మహేందర్ రెడ్డి టెన్త్ లో స్కూల్ ఫస్ట్ వచ్చినటువంటి బాలికలలో ఒకరికి బాలురలో ఒకరికి 5000 చొప్పున గిఫ్ట్ ఇస్తానని హామీ ఇచ్చారు. అబ్దుల్ రబ్జాని మాట్లాడుతూ.. స్టేజ్ పైన షెడ్డును నిర్మిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు మాట్లాడుతూ .. తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం ఇదోదికంగా విరాళాలు ప్రకటించడం హర్షనియమని దాతలను కొనియాడారు. ఇలాంటి పెద్దలను.. విద్యార్థినీ, విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, విద్యార్థులు విద్యతోపాటు ఉత్తమ క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, దేశభక్తిని అలవర్చుకోవాలని, తల్లిదండ్రులు గురువుల పట్ల కృతజ్ఞతగా ఉండాలని వెంకన్న బాబు మాటలతో పాటలతో విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సాయి ప్రసాద్ రెడ్డి, పాఠశాల అధ్యాపక బృందం, పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్న వార్షికోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను అలరించాయి. వివిధ క్రీడలలో, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని, గెలుపొందిన విజేతలకు అతిథుల ద్వారా బహుమతి ప్రధానం చేయించారు. మహమ్మద్ ఇబ్రహీం విజేతలకు బహుమతులను స్పాన్సర్ చేశారు. కార్యక్రమానికి సౌండ్ సిస్టంను పూర్వ విద్యార్థి అయిన అశోక్ చక్రవర్తి ఏర్పాటు చేశారు. అత్యంత వైభవోపేతంగా జరిగిన ఫరూఖ్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు, ఆహ్వానితులకు ఫిజిక్స్ ఉపాధ్యాయుడు రాజశేఖర్ రెడ్డి వందన సమర్పణ గావించారు

## ఘనంగా శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 15, (నవభూమి ప్రతినిధి) :** శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్, రాఘవేంద్ర సొసైటీలో శంకర్ నాయక్, వీరన్న నాయక్ ఆధ్వర్యంలో శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు లు హాజరై నివాళులు అర్పించారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ అజ్ఞానంలో వున్న ని తోటి బంజారాల విజ్ఞానం, అడవిలో పరిమలించిన మానవత్వపు పువ్వు, కన్నీళ్లు తుడిచేందుకు బంజారాల తోబుట్టువు శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరన్న నాయక్, శంకర్ నాయక్, సంధ్య, శివ చౌదరి, రమణ, పాల్గొన్నారు

# కొత్త రేషన్ కార్డు దరఖాస్తుదారులకు తప్పని తిప్పలు

### పేర్ల తొలగింపులో ఆలస్యం

### కార్యాలయం చుట్టూ తిరుగుతున్న దరఖాస్తుదారులు

**జన్నారం, నవభూమి:** నూతన రేషన్ కార్డుల పొందడానికి పాత రేషన్ కార్డులో ఉన్న పేర్లను తొలగించేందుకు తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న పేర్లు తొలగించకపోవడంతో నూతన రేషన్ దరఖాస్తు దారులు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు పేర్లు తొలగిపోయిన వారు మీ సేవలో వచ్చి దరఖాస్తు చేసుకుందామని వివరాలు నమోదుకు ఆన్లైన్లో పూర్తిస్థాయిలో పేర్లు డిలీట్ కాకుండా పోవడం వలన మళ్లీ తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి అధికారులని ప్రాధేయ పడుతున్నారు పేర్లు తొలగించే ప్రక్రియ త్వరగా చేపట్టి నూతన రేషన్ కార్డు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని దరఖాస్తుదారులు అధికారులను కోరుతున్నారు.

# మహిళా రైతులకు బిందు కిట్లు పంపిణీ, సెగల్ ఫౌండేషన్, హైటెక్ సీడ్ కంపెనీ




**చేగుంట ఫిబ్రవరి 17 నవభూమి–** సెహగల్ ఫౌండేషన్ మరియు హైటెక్ సీడ్ కంపెనీ, చేగుంట మండలంలోని పోతంపల్లి, కాసన్‌పల్లి, రుక్మాపూర్ మరియు రాంపూర్ గ్రామాలలోని మహిళా రైతులకు 19 బిందు సేద్యం యూనిట్లను పంపిణీ చేసారు. ప్రోగ్రాం లీడ్ వాణి మాట్లాడుతూ సాంప్రదాయ వరి నుండి పంట వైవిధ్యాన్ని ప్రోత్సహించడానికి మరియు నీటి సంరక్షణను ప్రోత్సహించడానికి ఈ యూనిట్లు అందించబడ్డాయని, రైతులు అదే నీటి వనరులతో మూడు రెట్లు ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయడానికి వీలు కల్పిస్తుందని తెలియజేసారు. బిందు సేద్యం యొక్క ప్రయోజనాలను వివరిస్తూ నీటి సంరక్షణకు, ఉత్పాదకత పెరిగడానికి, కలుపు మరియు వ్యాధి నియంత్రణ పంట వైవిధ్యీకరణకు మద్దతు ఇస్తుందని వివరించారు. అసిస్టెంట్ ప్రోగ్రాం లీడ్ అవినాష్ మాట్లాడుతూ స్థిరమైన వ్యవసాయానికి బిందు సేద్యం ఒక తెలివైన వ్యవసాయ పరిష్కారమని, ఈ సాంకేతికతను అవలంబించడం ద్వారా, రైతులు ఉత్పాదకతను పెంచుకోవచ్చని , నీటిని ఆదా చేసుకోవచ్చని తెలియజేసారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన వారు ఫీల్డ్ అసిస్టెంట్స్ విజయ్, శ్రావణ్, బాబు.

# సేవలాల్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**జన్నారం, నవభూమి:–** బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పొనకల్ మాజీ గ్రామపంచాయతీ సర్పంచ్ జక్కు భూమేష్ అన్నారు శనివారం కిష్టపూర్ గ్రామంలో సేవాలాల్ జయంతిని పూజ ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన పూజా కార్యక్రమంలో పాల్గొని సేవలల్ సమాజానికి మంచి మార్గాన్ని చూపారని ఆయన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.



# గుణాత్మక విద్య అందించాలంటే పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడాలి

■ **జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**





**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** గుణాత్మక విద్య అందించాలంటే పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలని ,అందుకు ప్రభుత్వం కేటాయించిన నిధులను సమర్థంగా వినియోగించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు పేర్కొన్నారు. ఐసీసీ సమావేశ మందిరంలో శనివారం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ఎంపిక చేసిన పాఠశాలల ప్రధానోపాధ్యాయుల తో పాఠశాలల అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీఎం శ్రీ పథకం కింద 44 పాఠశాలలు ఎంపికైనాయని ,ఎంపికైన పాఠశాలల్లో పీఎం శ్రీ పథకం కింద మంజూరైన నిధులతో క్రీడలు,నైపుణ్యాభివృద్ధికి వినియోగించాలని అధికారులకు సూచించారు. సర్వశిక్షాభియాన్ , పీఎం శ్రీ పథకం, నిధులతో పాఠశాలల అభివృద్ధి పనులు హోలిస్టిక్ గా అభివృద్ధి చేయాలని అన్నారు . జిల్లా లో పాఠశాలల అభివృద్ధి విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేలా ఉండాలని కలెక్టర్ సూచించారు. పీఎం శ్రీ పథకం కింద వచ్చిన నిధులను తరగతి గదుల నిర్మాణం, కిచెన్ గార్డెన్, ఫీల్డ్ విజిట్, ఎల్ఈడీ లైటింగ్, లైబ్రరీ అభివృద్ధి, మరుగుదొడ్లు, తాగునీటి వసతి, ల్యాబ్ ఏర్పాట్లు, స్పోర్ట్స్ కిట్స్ ,వంటి తదితర అభివృద్ధి పనులకు వినియోగించాలని అధికారులకు సూచించారు . పాఠశాలల్లో అభివృద్ధి పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి కావాలని అన్నారు. నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తిచేయాలి. నిధుల వినియోగం పారదర్శకంగా ఉండాలి. అధికారులు సమన్వయం తో వేగంగా పూర్తీ చేయాలని పేర్కొన్నారు. ఈ పథకం కింద ప్రాధాన్యత గా బాలబాలికలకు సురక్షిత, శుభ్రమైన వాతావరణం కల్పించడం, పర్యావరణహిత మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం , టెక్నాలజీ ఆధారిత బోధన అభ్యాస పద్ధతులను అందుబాటులోకి తేవడం , క్రీడలు, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలను లక్ష్యాలు గా చేర్చడం జరిగిందన్నారు . సర్వ శిక్షాభియాన్, పథకం జిల్లాలోని పాఠశాలలకు స్పోర్ట్స్ మెటీరియల్ ,పరికరాలు వంటి మెటీరియల్ కొనుగోలు చేసి స్టాక్ రికార్డ్స్ లో నమోదు చేయాలని తెలిపారు . ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని నిత్యం సమీక్షిస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా వేగంగా పూర్తీ చేయాలని సూచించారు. విద్యార్థులకు మెరుగైన అభ్యాస వాతావరణం కల్పించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో,డి ఇ ఓ వెంకటేశ్వర్లు , ఈ ఈ పి ఆర్ జగదీశ్ , జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఎంఈవోలు , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు

# ఆదర్శప్రాయుడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్

■ **ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తల్లి శశికళ రెడ్డి**

■ **పెద్దబాయి తండా, గోరిగడ్డ తండా యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు**



**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆదర్శప్రాయుడని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తల్లి శశికళ రెడ్డి పేర్కొన్నారు. బంజారా సోదర సోదరీమణులందరికీ సేవాలాల్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. సేవాలాల్ జయంతి సందర్భంగా బాలానగర్ మండలం పెద్దబాయితండాలో శనివారం పెద్దబాయి తండా, గోరిగడ్డ తండా యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గిరిజనుల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజు అని కొనియాడారు. సేవాలాల్ మహారాజ్ గొప్ప ఆధ్యాత్మిక గురువని, ఆయన ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలి అన్నారు. అసెంబ్లీ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా అనిరుద్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పెద్దబాయి తండా మరియు గోరిగడ్డ తండాలలో సేవాలాల్ మహారాజ్ ఆలయాల నిర్మాణానికి ఇస్తానన్న ఐదు లక్షల రూపాయలను త్వరలోనే అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేనావత్ శ్రీనివాస్, శ్రీనాథ్, మోహన్, సికిందర్, వినోద్, సేవాలాల్, వెంకట్, రమేష్, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు పెట్టాలి

■ **సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని**



**ఖమ్మంనగరం, నవభూమి, ఫిబ్రవరి15 :** కుల గణన ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి సామాజిక వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ వెంటనే అసెంబ్లీలో బిల్లు పెట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనంలో సిపిఎం జిల్లా కమిటి, మండల కార్యదర్శుల సంయుక్త సమావేశం పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయటం వలన ఉపయోగం ఉండదన్నారు. చట్టం చేయటం ద్వారానే బిసి లకు న్యాయం జరుగుతుందన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ ప్రయోజనం కోసం కుల గణనను వ్యతిరేకిస్తున్నాయని చెప్పారు. బిసిలకు అన్యాయం చేస్తున్నది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమన్నారు. రాజ్యాంగం ప్రకారం జనాభా లెక్కలు, కుల గణన చేపట్టాల్సిన బాధ్యత కేంద్రానిదే అన్నారు. బిజెపి నాయకులు ఇక్కడ బిసిల గురించి మొసలి కన్నీరు కార్చటం కాదు, బిసిలపై నిజంగా ప్రేమ ఉంటే నరేంద్ర మోడీని ఒప్పించి దేశవ్యాపితంగా కుల గణన చేపట్టాలని ఆయన సవాల్ చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ మిర్చి రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని, క్వింటాల్‌కు కనీసం 25 వేల రూ.లు ఇచ్చి కొనుగోలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలు కోసం వచ్చే బడ్జెట్‌లో తగిన విధంగా నిధులు కేటాయించాలన్నారు. బడ్జెట్‌లో నిధులు యివ్వకుంటే ప్రభుత్వానికి నిరసనలు తప్పవన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, వై.విక్రమ్, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, శీలం సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగని కలిసిన చేగుంట ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు కొలుపుల రామస్వామి



**చేగుంట ఫిబ్రవరి 17 నవభూమి-** మెదక్ జిల్లా చేగుంట మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొలుపుల రామస్వామి శ్రీ శ్రీ గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ను కలిసి ఎస్సీ వర్గీకరణలో భాగంగా మొదటి గ్రూప్ నుండి మూడో గ్రూపులో చేర్చాలని కోరారు మొదటి గ్రూప్ లో ఉంచడం వల్ల నా కొలుపుల (భవిష్యవాణి చెప్పే) వారికి అన్యాయం జరుగుతుందని మందకృష్ణ మాదిగతో చర్చించామని తెలిపారు గ్రామ దేవతలకు పూజలు కొలుపు రంగము భవిష్యవాణి చెప్పే పతను మాది అని అన్ని విధాలుగా వెనుకబడి ఉన్నామన వరిమి అని తెలిపారు వాటికి మొదటి గ్రూప్ నుండి మూడో గ్రూపులో చేర్చడం కోసం తగు చర్యలు తీసుకోవాలి తెలిపారు

# సీఐటీయూ యూనియన్‌లో పలువురి చేరిక



**రామకృష్ణాపూర్-నవభూమి-** మందమర్రి ఏరియాలోని సివిల్ పిట్ సెక్రటరీ రాజ్ కుమార్ నాయకత్వంలో కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పలువురు సివిల్ కార్మికులు సీఐటీయూ యూనియన్ చేరారు. ఈ సందర్భంగా శనివారం సీఐటీయూ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి వారికి కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ గెలిచిన సంఘాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను స్ట్రక్చర్ సమావేశాల ద్వారా మాట్లాడి పరిష్కరించాల్సి ఉండగా ఎన్నికల కోడ్ ఉన్నదని దాటవేస్తున్నారని మండిపడ్డారు. సివిల్ కార్మికుల సిబ్బంది కొరతను తగ్గించాలని వారి డిసిగ్నేషన్కు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ వెంకట స్వామి, అల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి, సీనియర్ నాయకులు అలవల సంజీవ్, ఆర్గనైజర్లు సంకె వెంకటేష్, డి సురేష్, కె శ్రీనివాస్, నాగరాజు కాంటాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు దూలం శ్రీనివాస్, సివిల్ కార్మికులు పాల్గొన్నారు

# ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయాలి

**ఏనుకూరు, నవభూమి , ఫిబ్రవరి 15:** ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీ పథకాలను వెంటనే అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ పథకాలు అమలు చేయించేందుకు పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమం పై జన్నారం గ్రామంలో శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు తప్ప అమలులో పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. ప్రభుత్వం రాజకీయాలకతీతంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు అందజేయాలన్నారు. రైతు భరోసాను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పనితీరుపై ఈనెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిర్రా కృష్ణయ్య షికారు శ్రీను, రాచ బంటి రమేష్, లేళ్ల వెంకటేశ్వర్లు, రాచబంటి కోటయ్య, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

# డీఎస్సీ-2008 ఉపాధ్యాయుల నియామకంలో హెచ్ఆర్ఏ ప్రామాణికంగా తీసుకోకూడదు - టీపీటీఎఫ్



**మహబూబాబాద్ ఫిబ్రవరి 15, నవభూమి :** డీఎస్సీ-2008 ఆధారంగా నియమితులయ్యే ఉపాధ్యాయులను హెచ్ఆర్ఏ (హౌస్ రెంట్ అలవెన్స్) ప్రాంతాల్లో కాకుండా ఇతర ప్రాంతాల పాఠశాలలకు కేటాయించేందుకు అధికారులు తీసుకున్న నిర్ణయం అనుచితమని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్ పేర్కొన్నారు. ఈ విషయంలో తక్షణమే పునర్విచారించాలని అధికారులను కోరారు. శనివారం నిర్వహించిన తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హెచ్ఆర్ఏ ప్రాంతాల్లో నియామకం కాబడిన ఉపాధ్యాయులు కాంట్రాక్టు ప్రాతిపదికన పని చేస్తున్నందున వారి నియామకంలో ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. పైగా, వారు కేవలం బేసిక్ పే మాత్రమే అందుకుంటున్నందున, దూరప్రాంతాలకు తరలింపు జరిగితే ఆర్థిక ఇబ్బందుల కారణంగా వారు ఉద్యోగాన్ని వదిలే ప్రమాదం ఉందన్నారు. ఈ నేపథ్యంలో, హెచ్ఆర్ఏ ప్రమాణంగా కాకుండా, అవసరమైన చోట ఖాళీలను పూరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాసులు, మండల అధ్యక్షుడు పాపావత్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి



**ఏనుకూరు నవభూమి ఫిబ్రవరి 15 :** మెదక్ జిల్లా చేగుంట మండలంలో సిఆర్పిలుగా విధులు నిర్వహిస్తూ శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రమేష్, ఎర్ర శ్రీనివాస్ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మండల ఎంఆర్సి కార్యాలయం ఎదుట శనివారం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి రెండు కుటుంబాలకు 10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు కుటుంబంలో అర్హులైన ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇవ్వాలన్నారు. రాష్ట్ర అధికారులు సమ్మె కాలంలో సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇచ్చిన హామీల ప్రకారం ప్రొసీడింగ్ వెంటనే విడుదల చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో టి ఎస్ ఎస్ యు ఎస్ మండల అధ్యక్షులు కృష్ణ ప్రసాద్, మెసెంజర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుద్రగిరి, సిబ్బంది హరిత,లత, సుమన్, శివాజీ, సాంబయ్య, కేజీబీవీ సిబ్బంది ఎస్ ఓ లావణ్య, మంగతాయారు, విజేత, అపర్ణ, కవిత పాల్గొన్నారు

# శ్రీవెంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు

**ఎరుపాలెం, నవభూమి, ఫిబ్రవరి16 :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం అలివేలు మంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం ప్రధాన అర్చకులు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో పంచామృతాలతో సర్వాంగాభిషేకం,స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. స్వామివారికి సాలగ్రామ మూల విరాట్ కు పంచామృతాలతో సర్వాంగాభిషేకం ఘనంగా..

# గార్లలో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు



**గార్ల, నవభూమి, ఫిబ్రవరి 15:** గ్వార్ భాయ్ ఏక్ మత్రో కమిటీ ఆధ్వర్యంలో శనివారం గార్లలో బంజారా ఆరాధ్యుడు సద్గురు శ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ప్రాంగణంలో సేవాలాల్ మహారాజ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భోగ్ భండారో కార్యక్రమాన్ని నిర్వహించి బంజారా అభ్యున్నతికి సేవా లాల్ చేసిన పోరాట పటిమలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గోర్ భాయ్ మాత్రో కమిటీ సభ్యులు మాలోతు శివ నాయక్, భూక్యా నాగేశ్వరరావు నాయక్, భూక్యా కస్నా నాయక్, బుచ్యా నాయక్, భద్రు నాయక్, మాలోతు వెంకట్ లాల్, గంగావత్ లక్ష్మణ్ నాయక్, జాటోతు ఝాన్సీ లక్ష్మి, అజ్మీరా బన్సీలాల్, భూక్యా హరి నాయక్, జాజోతు వీరన్న, రాములు నాయక్, తదితరులు పాల్గొన్నారు

# సమాజ అభివృద్ధిలో కమ్మలు కీలకంగా ఉండాలి, పువ్వాడ



**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 15:** సమాజాభివృద్ధిలో కమ్మ మహాజన సంఘం కీలకంగా ఉండాలని రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన కమ్మ మహాజన సంఘం కమిటీ సభ్యులు ఆయనను శనివారం కలిశారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో కమ్మ సంఘం సభ్యులు కీలకంగా ఉండాలని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరగకుండా సంఘ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలన్నారు. ఐక్యంగా ఉంటూ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. రాజకీయాలకు అతీతంగా నూతనంగా ఏర్పడిన కమిటీ పనిచేసి భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కొల్లు రఘు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చావా రాము, వైస్ ప్రెసిడెంట్ కర్ణాటి రమాదేవి, జాయింట్ సెక్రెటరీ వజ్జా శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు, కోలేటి నవీన్, మేదరమెట్ల స్వరూపరాణి, నంబూరి ప్రసాద్, పోతినేని భూమేశ్వర్ రావు, తుమ్మలపల్లి నాగేశ్వరావు, కో అప్షన్ సభ్యులు తాళ్ళూరి మురళీకృష్ణ, బండి రవి కుమార్, నాయకులు వల్లభనేని రామారావు, చిరుమామిళ్ల నాగేశ్వరరావు, జశ్వంత్, చీకటి వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా శ్రీశ్రీశ్రీ త్రిమూర్తి స్వరూప గురుదత్త స్వామి విగ్రహా ప్రతిష్ట మహోత్సవం

**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 15, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి నియోజక వర్గం భరత్ నగర్ కాలనీ లోని శ్రీ హరి హరక్షేత్రంలో శనివారం శ్రీశ్రీశ్రీ త్రిమూర్తి స్వరూప గురుదత్త స్వామి వారి విగ్రహా ప్రతిష్ట మహోత్సవం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ పి నాగిరెడ్డి, నాగరాజు, కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ఎన్. నాగేంద్రబాబు, కొల్లా శంకర్, పండుగ సూర్య, పోలే బోయిన శ్రీనివాస్, దుర్గా ప్రసాద్, రాము, సుదర్శన్, మురళీ, ప్రసాద్, కిరణ్, జనార్ధన్, భీమరాజు తదితరులు పాల్గొన్నారు